August 2016 ఆగస్టు 2016

*Rights without duties make anarchy Duties without rights make slavery*
- Francis Bacon

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

*Eternal Vigilance is the price of liberty* - **Jawaharlal Nehru**

## బలమైన యూనియనే సభ్యుల ప్రయోజనాలకు శ్రీరామరక్ష



పరిస్థితులనుబట్టి యాజమాన్యాలు అప్పుడప్పుడూ కాస్త మృదువుగా, మరొకప్పుడు కఠినంగా వ్యవహరించినట్లు కన్పించినా వాటి మౌలిక స్వభావం మాత్రం మారదనీ సభ్యుల హక్కులు, ప్రయోజనాలు కాపాడడానికి బలమైన యూనియన్ అవసరం ఎల్లప్పుడూ ఉంటుందని గత ఆగష్టు 20న విశాఖపట్టణం మెయిన్ బ్రాంచ్‌లో సభ్యులతో ఇష్టాగోష్టి సమావేశంలో ప్రసంగిస్తూ మన యూనియన్ ప్రధాన కార్యదర్శి ఫెడరేషన్ అధ్యక్షులు కా॥వి.వి.ఎస్.ఆర్.శర్మ స్పష్టం చేశారు. సభ్యులు నాయకత్వం మీద పరిపూర్ణ విశ్వాసం ఉంచి బలపరచినప్పుడే యూనియన్ కూడా యాజమాన్య కార్మిక వ్యతిరేక విధానాలను గట్టిగా ప్రతిఘటించగలుగుతుంది. మన యూనియన్‌పట్ల సభ్యులు అచంచల విశ్వాసం ప్రకటిస్తున్నందువల్లే నాయకత్వం చాలా సమస్యలను సంప్రదింపుల ద్వారానే పరిష్కరించగల పటిష్టమైన స్థితిలో ఉంది. సుదీర్ఘకాలం యూనియన్ కార్యకలాపాల్లో పాలుపంచుకొన్న సీనియర్ కామ్రేడ్లకు నాయకత్వంతో సన్నిహిత సంబంధాలు సహజంగానే ప్రగాఢంగా ఉంటాయి. కొద్ది సంవత్సరాల క్రితం బ్యాంక్ సర్వీసులో చేరిన యువతరం సభ్యులకు మన యూనియన్ ఆశయాలు, ఆదర్శాలు, పోరాట చరిత్ర గురించి పూర్తి అవగాహన ఉండకపోవచ్చు. వారికావిషయాలన్నీ వివరించి చెప్పి క్రియాశీల సభ్యులుగా తయారు చేయవలసిన బాధ్యత సీనియర్ కామ్రేడ్లందరి మీద ఉంది. సభ్యులకు, నాయకత్వానికి మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడినప్పుడే యూనియన్ మరింత పటిష్టవంతమౌతుందని కా॥శర్మ ఉద్ఘాటించారు.

ఎస్.బి.ఐ.లో సబ్సిడరీ బ్యాంకుల విలీనానికి సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు కా॥శర్మ సుదీర్ఘమైన వివరణ ఇచ్చారు. ప్రపంచస్థాయి బ్యాంకుల జాబితాలో భారతదేశానికి చెందిన ఏ బ్యాంక్ కూడా స్థానం సాధించుకోలేనందువల్ల 4-5 బ్యాంకులను విలీనం చేసి ప్రపంచస్థాయి బ్యాంక్‌ను ఏర్పాటు చేయడం ద్వారా మన బ్యాంకింగ్‌రంగం వైపు ఇతరదేశాల దృష్టిని ఆకర్షించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ఎస్.బి.ఐ.లో అనుబంధ బ్యాంకుల విలీన నిర్ణయానికి మిశ్రమ స్పందన వ్యక్తమౌతోంది. అసోసియేట్ బ్యాంక్స్ ఆఫీసర్స్ ఈ నిర్ణయంపట్ల హర్షం ప్రకటించగా మరికొన్ని యూనియన్లు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి. ఎన్‌సిబిఇ, ఎస్.బి.ఐ. స్టాఫ్ ఫెడరేషన్లు ఈ విషయంలో అన్ని కోణాల నుండి సమస్యలను విశ్లేషించి ఉద్యోగుల భవిష్యత్తును, బ్యాంక్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకుంటాయని కా॥శర్మ తెలియజేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ఎస్.బి.ఐలో విలీనమైనట్లయితే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మొత్తం శాఖలు 2800 దాకా ఉంటాయి. అప్పుడు నిర్వహణా సౌలభ్యం దృష్ట్యా హైదరాబాద్ సర్కిల్ రెండుగా విభజింపబడే అవకాశముందని కూడా కా॥శర్మ తెలిపారు.

ప్రస్తుతం మనదేశంలో అమలులో ఉన్న పారిశ్రామిక వివాదాల చట్టం ఫలితంగా యాజమాన్యాలు తమ ఇష్టానుసారం వ్యవహరించలేకపోతున్నాయి. విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించడానికి మన ప్రభుత్వం కార్మిక చట్టాలను నీరుగార్చడానికి 44 కార్మిక చట్టాల స్థానంలో పారిశ్రామిక సంబంధాల బిల్లును ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తోంది. ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరించడానికి మొండిబకాయిల సమస్యని సాకుగా చూపిస్తున్నారు. బ్యాంకులకు వేల కోట్ల రూపాయల రుణాలను ఎగ్గొట్టిన విజయ్ మాల్యాలాంటి బడా వ్యాపారుల కొమ్ముకాస్తూ మొండి బకాయిల సమస్య తలెత్తడానికి బ్యాంక్ ఉద్యోగులే కారణమన్నట్లు ప్రభుత్వం వ్యవహరిస్తోందని కా॥శర్మ తీవ్రంగా విమర్శించారు.

ఉద్యోగుల వైద్య భీమా పథకం గురించి సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ దంత సంబంధ చికిత్సకు కూడా వైద్య భీమా పథకం వర్తింపజేయాలని ఫెడరేషన్ కోరుతోందని ఆయన తెలిపారు. ఆ కవరేజ్ కోసం భీమా కంపెనీలు ఎక్కువ ప్రీమియం చెల్లించాలని కోరుతున్నందువల్ల ఆ విషయమై యాజమాన్యంతో చర్చలు కొనసాగుతున్నాయని కా॥శర్మ వివరించారు.

ఈ సమావేశంలో విశాఖపట్నం మాడ్యూలు వైస్ ప్రెసిడెంట్ కా॥వి.శ్రీనివాస్, డి.జి.యస్ కా॥యన్.సాంబశివరావు మరియు మాడ్యూలు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**అహింస సద్గుణం లాంటిది. హింస అసమర్థతలాంటిది.**

# విశాఖపట్టణం కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ 23 వ సర్వసభ్య సమావేశము




**జూ**లై 21వ తేదీన విశాఖపట్టణం హోటల్ దస్పల్లాలో, క్రెడిట్ సొసైటీ 23 వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మన ఫెడరేషన్ అధ్యక్షులు, మన యూనియన్ ప్రధాన కార్యదర్శి కా॥ వి.వి.యన్.ఆర్.శర్మ, మన యూనియన్ అధ్యక్షులు కా॥యన్.రాధాకృష్ణన్, మాడ్యూలు కార్యవర్గ సభ్యులు పాల్గొన్న ఈ సమావేశానికి, అధిక సంఖ్యలో సభ్యులు విచ్చేసారు. సొసైటీ అధ్యక్షులు కా॥యం.వి.యస్.కామరాజు సభకు అధ్యక్షత వహించారు. కా॥వి.వి.యస్.ఆర్.శర్మగారు ఉపన్యసిస్తూ దేశంలో బ్యాంకింగ్ రంగంలో ఇటీవల చోటు చేసుకొంటున్న పెనుమార్పులను ప్రస్తావించారు. ప్రభుత్వరంగ బ్యాంకులను విలీనం చేసి 4 లేక 5 బ్యాంకులను ఏర్పాటు చేయాలని తద్వారా అంతర్జాతీయ బ్యాంకులకు దీటుగా వాటిని తయారు చేయాలని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. దీనిలో భాగంగానే ప్రభుత్వ వాటాను తగ్గించే విధంగా మరియు విదేశీ పెట్టుబడులకు వీలు కల్పించే నిర్ణయాలకు పాల్పడుతోంది. అలాగే, 'ప్రపంచీకరణ' కు పెద్ద పీటవేస్తూ బ్యాంకుల ప్రవేటీకరణకు మార్గాన్ని మరింత సుగమం చేస్తున్నారని చెప్పారు. ఇటువంటి సందర్భంలో బ్యాంకు ఉద్యోగులు వారి బాధ్యతగా, ఈ పరిణామాలను నిలువరించటానికి కార్యోన్ముఖులు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాల అమలుకు బ్యాంకు ఉద్యోగులను ఉపయోగించుకుంటూ వారి జీతాల విషయంలో మాత్రం ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని దుయ్యబట్టారు. బ్యాంకులను ప్రవేటీకరణవైపు మళ్ళించాలని చూస్తున్న ప్రభుత్వ నిర్ణయాలు మనకు, సామాన్య ప్రజానీకానికి శ్రేయస్కరంకాదని వివరించారు. కార్మిక చట్టాలకు కూడా మార్పులు చేయటానికి ప్రయత్నిస్తున్నారని, దానిని వ్యతిరేకిస్తూ 29 జూలై 2016 న ఒకరోజు సమ్మెకు యుఎఫ్‌బియు పిలుపు ఇచ్చిందని ఆ సమ్మెను బ్యాంకు ఉద్యోగులు దిగ్విజయం చేసారని కా॥శర్మ తెలిపారు. సొసైటీ అధ్యక్షులు కా॥ఎమ్.వి.ఎస్. కామరాజు గారి పదవీ విరమణ సందర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ సొసైటీ భవితకు ఎంతో మంచి బాటవేసారని, ఎంతో నేర్పు, ఓర్పుతో సొసైటీ ముందుకు సాగటానికి తమవంతు కృషి చేసారని, వారికి పదవీ విరమణ అనంతరం కూడ సుఖ సంతోషాలను, ఆయురారోగ్యాలను ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

మన యూనియన్ అధ్యక్షులు కా॥ఎన్.రాధాకృష్ణన్ తన ప్రసంగంలో ఈ సొసైటీ చాలా అభివృద్ధి సాధించిందని, దాని పని తీరు మెరుగుపడటంలో ప్రధాన సూత్రధారి కా॥కామరాజు గారని, భవిష్యత్తులో పదవులు చేపట్టేవారు కా॥రాజుగారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

మాడ్యూల్ ఉప ప్రధాన కార్యదర్శి కా॥సాంబశివరావు మాట్లాడుతూ, రాబోయే కాలంలో మన బ్యాంకింగ్ రంగంలో వచ్చే మార్పులు, విధానాలు సభ్యులు అవగాహన చేసుకొని, యూనియన్‌కు తమ వంతు సహాయ సహకారాలు అందించి పురోగతి సాధించాలని సభ్యులకు తెలియచేస్తూ, కా॥కామరాజుగారి సేవలను, వారి కార్యదీక్షతను కొనియాడారు.

ఈ సభలో, మాడ్యూల్ ఉపాధ్యక్షులు కా॥వి.శ్రీనివాస్, సహాయ ప్రధాన కార్యదర్శి కా॥ జెఎస్ఆర్‌కె కుమార్, కా॥ఆర్.నరేంద్ర కుమార్, కా॥ఎ.సుష్మ ప్రసంగించారు. సభ్యులందరి హర్షధ్వానాల మధ్య కా॥కామరాజుగారి సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సభ్యులందరూ కా॥రాజు గారికి వీడ్కోలు పలకగా, సభా కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.



# విజయవంతమైన దేశవ్యాప్త సమ్మె




ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరణ చేయడానికి, కార్మిక చట్టాలను కార్మికుల సంక్షేమానికి వ్యతిరేకంగా ఆ చట్టాలను మార్చడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వ్యతిరేకిస్తూ మరియు బ్యాంకులో కోట్ల రూపాయలు రుణాలు పొంది వాటిని సకాలంలో చెల్లించకుండా ఉద్దేశ పూరితంగా ఎగవేస్తున్న వారి మీద కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బ్యాంకు ఉద్యోగులు యూనైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ద్వారా భారత ప్రభుత్వానికి అనేక పర్యాయాలు తెలియ చేసారు.

బ్యాంకు ఉద్యోగ యూనియన్‌లు మరియు దేశంలోని అన్ని ట్రేడ్ యూనియన్‌లు వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం ఆర్థిక మరియు కార్మిక రంగాలలో మార్పులను చేయడానికి చర్యలు చేపట్టింది.

ప్రభుత్వము చేపడుతున్న సంస్కరణలను వ్యతిరేకిస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ జూలై 29 న దేశ వ్యాప్త బ్యాంకుల సమ్మెకు పిలుపునిచ్చింది. ఆ రోజున దేశంలో బ్యాంకు లావాదేవీలను స్తంభింప చేస్తూ బ్యాంకింగ్ రంగంలోని అన్ని ఉద్యోగ సంఘాలు సమ్మెలో పాల్గొని, సమ్మెను విజయవంతం చేసాయి.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో యుఎఫ్‌బియు ఆధ్వర్యంలో పలుచోట్ల సభలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాలలో భాగంగా జూలై 25న విజయవాడ, విశాఖపట్టణం, నిజామాబాదు, కడప మరియు మహబూబ్‌నగర్‌లలో జూలై 26న వరంగల్, తిరుపతి, గుంటూరు, కర్నూలు, ఖమ్మంలలో నిరసన సభలు నిర్వహించారు.

హైదరాబాద్‌లో నిరసన కార్యక్రమాలలో భాగంగా జూలై 19 న "సేవ్ పబ్లిక్ సెక్టార్ బ్యాంక్స్" అనే నినాదంతో సెమినార్ ఏర్పాటు చేయబడింది. కా॥వి.వి.యస్.ఆర్ శర్మ నేతృత్వంలో జరిగిన ఈ సెమినార్‌లో యుఎఫ్‌బియులోని ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్, హైదరాబాదు నుండి ప్రొ॥హరగోపాల్, ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ అధ్యక్షులు కా॥టి.నరసింహన్ ఈ సెమినార్‌కు వక్తలుగా విచ్చేసి ప్రభుత్వరంగ బ్యాంకులను కాపాడుకుందామనే తమ అమూల్యమైన సందేశాన్ని తెలియచేసారు.

హైదరాబాద్‌లో జూలై 29న ఒకరోజు సమ్మెలో భాగంగా ఎస్‌బిహెచ్ గన్‌ఫౌండ్రీలో జరిగిన సభలో అన్ని బ్యాంకుల సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. మన యూనియన్ ప్రధాన కార్యదర్శి, ఫెడరేషన్ అధ్యక్షులు కా॥వి.వి.యస్.ఆర్.శర్మ అధ్యక్షతన జరిగిన ఈ సభలో యుఎఫ్‌బియు కన్వీనర్ కా॥ యం.వి.మురళి, మాజీ ఎమ్ఎల్‌సి శ్రీ నాగేశ్వర్ మరియు సెంట్రల్ ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొని ప్రభుత్వ రంగ బ్యాంకులను కాపాడుకోవాల్సిన అవసరం వుందని ఇందుకు ఉద్యోగులు మరియు భారత పౌరులు కృషి చేయాలని తెలుపుతూ సమ్మెకు సంఘీభావం వ్యక్తపరిచారు.

## విరాళాలు

| పేరు | బ్రాంచి | విరాళం |
|---|---|---|
| కె.సరస్వతి జె.రావు | హైదరాబాదు మెయిన్ | 10,116/- |
| కె.బాలాజీరావు | సంతపేట, ఒంగోలు | 5,116/- |
| పి.ప్రసాదరావు | ఒంగోలు | 5,116/- |
| బి.శ్రీనివాసరావు | తెనాలి బజారు | 3,116/- |
| డి.శ్రీనివాసరెడ్డి | కళ్యాణదుర్గం | 2,116/- |
| అబ్దుల్ రహీమ్ | గుడివాడ బజారు | 2,000/- |
| జి.సరళశ్రీ | సిసిపిసి, హైదరాబాదు | 1,126/- |
| డి.సుబ్బారావు | చాకిచెర్ల | 1,116/- |
| కె.గాంధి | కూచిపూడి | 1,116/- |
| వి.యు.భాస్కరరావు | ఎఒ, విజయవాడ | 1,116/- |
| బి.జాకబ్‌రాజు | ఉయ్యూరు | 1,116/- |
| ఎం.ఎస్.కె.ఎస్.ప్రసాద్ | గంపలగూడెం | 1,116/- |
| కె.ప్రవీణ్ | ఎల్‌హెచ్ఒ హైదరాబాదు | 1,116/- |
| యమ్.రాజేశ్వరరావు | కొణిదెన | 1,116/- |
| బి.శ్రీరాములు | ఎడిబి.జనగాం | 1,016/- |
| జి.వెంకటేశ్వరరావు | నాగాయలంక | 558/- |

**యూనియన్‌పై అభిమానంతో విరాళాలనందించిన ఈ కామ్రేడ్లందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.**

# యూనియన్ ట్రెజరర్ కా॥కె.మురళీకృష్ణ పదవి విరమణ సభ



మన యూనియన్ ట్రెజరర్ కా॥కె.మురళీకృష్ణ జూలై 30 న బ్యాంకు సర్వీసు నుండి రిటైర్ అయిన సందర్భంగా ఆయనకు ఆగష్టు 2న సన్మాన కార్యక్రమం హైదరాబాదు ఎల్‌హెచ్‌ఓ ప్రాంగణంలో నిర్వహించారు.

హైదరాబాదు మెయిన్ బ్రాంచిలో ఛీఫ్ అసోసియేట్‌గా పనిచేసిన కా॥మురళీకృష్ణ 1982 జూన్‌లో మన బ్యాంకులో నందిగామ బ్రాంచిలో క్లర్క్‌గా చేరారు. ఆయన తన బ్యాంకు సర్వీసులో నందిగామ, తెలప్రోలు, విజయవాడ రీజనల్ ఆఫీస్, హైదరాబాదు ZOCC, డాటా ప్రోసెసింగ్ సెంటర్, హైదరాబాదు LHO, ఎన్ఆర్ఐ బ్రాంచి, హైదరాబాదు మెయిన్ బ్రాంచి, సికింద్రాబాద్ బ్రాంచి చివరగా మరల హైదరాబాదు మెయిన్ బ్రాంచిలో పనిచేసారు. క్లర్క్‌గా చేరిన కా॥మురళీకృష్ణ తదుపరి డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా, స్పెషల్ అసోసియేట్‌గా మరియు ఛీఫ్ అసోసియేట్‌గా తమ విధులను నిర్వర్తించారు.

యూనియన్ కార్యక్రమాలలో సిన్సియర్‌గా పాల్గొనే కా॥మురళీకృష్ణ హైదరాబాదు లోకల్ హెడ్ ఆఫీస్ యూనిట్ ట్రెజరర్‌గా, హైదరాబాదు ఎల్‌హెచ్‌ఓ క్యాంపస్ క్యాంటిన్ మేనేజరుగా, లోకల్ ఇంప్లిమెంటేషన్ కమిటీ సెక్రటరీగా, సర్కిల్ వెల్‌ఫేర్ కమిటీ సభ్యునిగా, హైదరాబాదు రీజనల్ ఆఫీస్‌లో అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా, హెడ్ క్వార్టర్స్ ఎజిఎస్‌గా మరియు యూనియన్ ట్రెజరర్‌గా ఆయన ఎంతో సమర్థవంతంగా తన విధులను నిర్వహించారు. ఆయన పనిచేసిన అన్ని స్థాయిలలో మన యూనియన్ సభ్యులకు సహకరిస్తూ నిస్వార్థ సేవలను అందించారు. హెడ్ క్వార్టర్స్ కార్యవర్గ సభ్యునిగా ఆయన లోకల్ హెడ్ ఆఫీస్‌లో పిపిఎఫ్ & జి మరియు హెచ్ఆర్ఎమ్ఎస్ డిపార్టుమెంట్‌లలో సభ్యుల సమస్యలను యాజమాన్యంతో చర్చించి వాటిని పరిష్కరించేవారు.

యూనియన్‌కు మరియు సభ్యులకు మంచి సేవలందించిన కా॥మురళీకృష్ణ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మన యూనియన్ జనరల్ సెక్రటరీ, ఫెడరేషన్ ప్రెసిడెంట్ కా॥వి.వి.యస్.ఆర్.శర్మ, మన యూనియన్ ప్రెసిడెంట్ కా॥ఎన్.రాధాకృష్ణన్, హెడ్ క్వార్టర్స్, హైదరాబాదు 1 & 2 రీజనల్ ఆఫీస్ కార్యవర్గ సభ్యులు పాల్గొని ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ధన్యవాదాలు తెలిపారు. తదుపరి కా॥మురళీకృష్ణ సభనుద్దేశించి మాట్లాడుతూ తన విధి నిర్వహణలో సహకరించిన కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు. యూనియన్ సహకారం, ప్రధాన కార్యదర్శి, అధ్యక్షుల ప్రోత్సాహంతోనే తన విధులను సక్రమంగా చేయగలిగానని తెలుపుతూ ప్రధాన కార్యదర్శికి, అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సభలో హెడ్ క్వార్టర్సు, హైదరాబాదు 1 & 2 రీజనల్ ఆఫీస్ కార్యవర్గ సభ్యులు, హైదరాబాదు ఎల్‌హెచ్‌ఓ ప్రాంగణంలోని యూనిట్ల లోకల్ సెక్రటరీలు, సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించి ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేసారు.






## FROM BANYAN TREE TO KEYHOLE - SBI'S ICONIC LOGOS TELL A TALE

It was the prestigious National Institute of Design (NID) that designed the iconic keyhole logo for State Bank of India, with matching fonts of the name of the bank in nine Indian languages, in 1971.

The country's largest lender, with a combined balance sheet of over ₹ 37 lakh crore, 22,500 branches, 52,000 ATMs and 2.77 lakh employees, is now poised to enter the exclusive club of top global banks, following merger of five of its associate banks, and Bharatiya Mahila Bank, with itself.

Under the Imperial Bank of India Act, 1920, the British had established the Imperial Bank of India (IBI) in 1921 in which were amalgamated the Banks of Calcutta, Bombay and Madras.

In 1955, following a Parliament Act, IBI became State Bank of India with a new logo, a banyan tree in a round coin form.

After nationalisation of 14 banks in 1969, when 'financial inclusion' commenced with nationalised banks increasingly branching out to unbanked areas and people, SBI decided to go in for an image makeover. The change was necessitated as some SBI officials felt that the symbol of a banyan tree was "inappropriate" as no other plant could grow under its span!

SBI commissioned NID with this professional job and the new logo was created in 1971.

A two-member design team was set up for the purpose. Shekhar Kamath and Vikas Satvalekar, ably guided by Prof Dashrath Patel, Head of Design Department, were entrusted the task of creating a new logo.

The new logo of a solid circle with a keyhole symbol, resembling a lock-and-key was the contribution of Kamath. The logo depicted the purpose of the bank— that of a custodian safeguarding customers' money. The bank adopted the new logo on October 1, 1971. Mahendra Patel designed the matching fonts of the title of State Bank of India in nine languages which are used even today.

Of the seven central banks of former princely States that became associate banks of SBI, two (State Bank of Saurashtra and State Bank of Indore) were merged with the behemoth in the last decade.

The remaining five (State Banks of Hyderabad, Mysore, Travancore, Bikaner and Jaipur, and Patiala) are set to follow suit by the end of the current financial year.

*Courtesy :* **Business Line**

## BANK UPDATES

- It is reiterated that branches should ensure "Need based" marketing based on the profile and needs of the customers and there should be no linkage of cross sell products for availing of any Bank's products or Services.
- On pressing the hot keys 'Ctrl+Shift-A in CBS, a small window containing the status (Y/N) for INB,ATM & SMS facility pops-up on the screen. Front line staff to make use of this facility extensively and push INB and Card usage.
- Savings Bank accounts can be opened in the names of Government departments/ bodies/agencies in respect of grants/ subsidies released for implementation of various programmes /Schemes sponsored by GOI/ State Governments subject to production of an Authorization.
- All proposals of above Rs. 1 crore submitted w.e.f. 01.05.2016 should invariably be prepared on the Modified Form DD, Form S, Form DDS, and Form M and through LOS/LLMS only.
- A new product SOLAR PHOTOVOLTAC WATER PUMPING SYSTEM FOR INRRIGATION UNDER TIE-UP has been designed to finance progressive farmers to enhance the credit flow to agri investment specially irrigation to improve the productivity.
- Financial inclusion: RuPay Card-Personal Accident Insurance. Benefits of insurance will be availabie to the cardholders who performed minimum one successful transaction at any channel within 90 days prior to date of accident including accident date.
- The name of the JAI JAWAN PENSION LOAN FOR YOUNG DEFENCE PENSIONERS has been changed as JAIJAWAN PENSION LOAN with some modification.
- W.E.F. 01ST JUNE, 2016, the risk cover under PMJJBY will commence only after the completion of 45 days from the date of debit of premium in customer account. However deaths due to accidents will be exempt from this Lien Clause.
- Detailed SOP for installation & handling of CCTV in cash vans and specifications for various equipment to be installed in cash van is prepared.

## THE CRISIS IN PUBLIC SECTOR BANKS

**Under pressure from RBI, they have presented a true picture of losses. It is now up to the government**

Several thoughts arise when we look at the horrific results declared by banks in this quarter. At one level, it is simply appalling that mismanagement and political interference allowed things to get this bad. The second thought is relief that this problem is now being acknowledged, along with hope that it might be dealt with.

There hasn't yet been a "Lehman moment", to quote Dr Rajan, and with luck a full-blown crisis can be avoided. Public sector banks (PSBs) can be recapitalised. Poor management can be overhauled. Due-diligence and loan assessment systems can also be revitalised. If, political interference is reduced, the system could emerge stronger. Of course, that's a lot of 'ifs'.

The Reserve Bank of India (RBI)'s insistence that bad loans be recognised and provisioned for has meant declaring massive losses for most PSBs. As of now, it does not seem that the private sector banks will need to recapitalise and shore up net worth immediately, though all banks must raise cash to fulfil Basel III norms. The PSBs have much higher recapitalising needs, too.

The levels of non-performing assets (NPAs) are mind-boggling. The banking sector as a whole has seen gross NPAs rising by over 80 per cent since March 2015. Gross NPAs are defined as loans that have seen delays of at least three months in terms of payment of principal or interest. Net NPAs, meaning NPAs that are not provisioned for, have roughly doubled in the same time.

The biggest NPAs are in the energy sector and in iron and steel. The latter industry has been hit by collapsing global commodity prices and low demand. The former has been hit by, among other things, the refusal of various states to set power rates at reasonable levels. Schemes like UDAY (Ujjwal Discom Assurance Yojana), which convert dues of state-run distribution companies into bonds issued by states (with implicit sovereign guarantees), will paper over some losses. The Punjab government is trying to negotiate a similar scheme to write off Rs 20,000 crore it owes banks for procurement of foodgrains.

There hasn't been much pick-up in industrial activity either, going by the Index of Industrial Production across 2015-16. This probably means more loans going sour. RBI has asked banks to provision for 15 per cent losses on strategic debt restructuring and that could be an under-estimate in terms of likely SDR losses.

RBI has set FY 2016-17 as the year when NPAs are to be wiped off the books. That could mean a few more quarters of terrible results. At the end of this cyclone, we will have a clearer picture of how much balance sheet recapitalisation is required.

If the PSBs are to meet Basel-III norms, huge sums will be required. The timeline for Basel-III is 2018-19, also an election year. The bill for PSB recapitalisation would run upwards of Rs 3 lakh crore, maybe upwards of Rs 4 lakh crore, in terms of fresh Tier-1 capital.

Even if the government is willing to reduce equity stakes, it will find it hard to tap the markets for that sort of cash. If the government is unwilling to reduce equity stakes (more likely in an election year), it will scramble to find that cash from internal resources. So far, it has committed to subscribing about a fourth of the minimum amount that will be necessary.

Just putting up fresh capital will not be enough. The underlying issues must be dealt with. The NPAs built up over many years because of political interference and poor due-diligence. There is no incentive for PSBs to be run on commercially sane lines. In many banks, the government has not even bothered to appoint a chief executive officer (CEO). The market will not respond positively until these issues are addressed. RBI has set the ball rolling by forcing banks to present a true picture of losses. Now it's up to the owner to overhaul the banking system.

*Courtesy :* **Business Standard**

## FASCINATING FACTS

- A fly's recation time is 30 milliseconds
- Butterflies taste with their back feet
- Moths have no stomach
- Bees and house flies flap their wings 200 times a second
- The most eaten fruit in America is the banana
- The ancient Greeks first grew carrots as a form of medicine and not a food
- Originally in 1886 Coca Cola was introduced as an 'intellectual beverage' to boost brain power
- Over a third of all pineapples come from Hawaii
- The frozen foods were first introduced in the 1920.
- John Kellogg invented corn flakes
- 60 cows can produce a ton of milk each day
- Orange Fanta is the 3rd largest selling soft drink in the world
- Italy and France produce over 40% of all wine
- There are over 15,000 different kinds of rice
- The ideal temperature to fall asleep is between 18-30c
- Canada has more lakes than any other country
- The largest island in the Mediterranean sea is Sicily
- 90% of all volcanic activity occurs in the ocean
- The Nile river flows North
- Spain's largest source of income is from tourism
- Coca Cola was founded by Joseph A Biedenharn

# HEADACHES, MOOD SWINGS & FATIGUE: WHAT HAPPENS WHEN YOU DON'T DRINK ENOUGH WATER ?

How much water do you drink in a day? Think long and hard before you answer. And feel free to include tea, coffee, fruit juice, soda or any other beverage in this calculation as well. If you drink anywhere between six to eight glasses a day, then you're just about fine. If not, then you're in for trouble

We know that water is central to our body's day-to-day functioning. When we exhale we lose water. When we sweat we lose water along with bodily salts like sodium, potassium and chloride, which are essential for biological functioning. These salts pretty much dictate all of the body's cell-to-cell communication including muscle operation, and are the reason why you get cramps and muscle contractions when you work out and don't hydrate yourself enough

Not drinking enough water might not have any glaring immediate effects but if it becomes an everyday habit, then a while later there will be consequences - dehydration being a start. Dehydration is a condition that happens when you lose more bodily fluids than is required; and your water consumption is not sufficient to make up for the deficit.

**How Does Your Body React? Signs and Symptoms**

Without sufficient hydration, your body won't perform at its usual pace and you'll feel tired through the day. The lack of fluid and electrolytes in the body will result in a decreased blood volume, and your heart will have to work quicker, pump faster and make an extra effort to transmit crucial nutrients and oxygen to the brain, skin, muscles and different organs of the body.

Dull and droopy skin, the inability to focus, dizziness, confusion, lack of strength and lightheadedness are also some inevitable consequences of dehydration.

Inadequate oxygen supply to the brain leads to dilated blood veins, which in turn results in severe headaches. Also, your frequent mood swings and irritability are signs that your body is asking for fluids.

**Kidney Stones** - When you're dehydrated, minerals like calcium, oxalate, magnesium and sometimes uric acid, concentrate easily and settle on the kidney or the ureter (the track that links the kidney to the bladder). This crystalised mass gradually transforms into a stone. Over 70% of our muscles are made up of water but dehydration inhibits the muscles to function properly, burn fat, generate energy and initiate hunger. So, you're left with a considerably slow metabolism.

**Why Water Should be Your Drink of Choice?**

Water is involved in almost all biological functioning of the body, and healthy hydration triggers metabolism like nothing else. Research suggests within 10 minutes of water intake, body metabolism rate increases by 30% for both men and women. Sufficient water in the system makes the calorie burning muscles perform better and helps you distinguish between hunger pangs and thirst cues.

Dehydration also dips blood production and gives you fatigue. Keep a water bottle by your work table and continue sipping water all day. You will be surprised to see how fast water consumption relieves fatigue and re-energises you.

Like any other organ in the body, the skin which is made up of cells, too consists of water. But the water caters to the needs of all the other organs in our body before reaching the skin. So to avoid flaky, dull and wrinkled skin, you should take enough glasses of water a day. Water is also constantly at work to maintain a healthy balance of electrolytes in our body and prevent headaches and migraines. The presence of sufficient fluids in the body ensures easy digestion by hydrating the gastrointestinal tracks. It also facilitates us to get rid of toxins through urination, perspiration and regular bowel movements. Along with regulating body temperature, this magic fluid keeps sensitive tissues around the eyes, nose, mouth and ears moist. Staying hydrated is also essential to protect the spinal cord as water lubricates and cushions the intricate joints in our body.

**How to Make Water Taste Better**

**Flavour, flavour all the way :** Add a drop of lemon to the glass of water at your work table for a refreshing citrusy taste.

**Fruit punch :** Add some diced fruits like grapes, strawberries and oranges and leave them overnight. Strain it in the morning and relish it all day!

**Pineapple calling :** Soak pineapple chunks in water for at least 2 hours. Strain the fruits away and you have delicious smelling water by your side!

**Juice it up :** Pour a drop of fresh, unsweetened fruit juice for a splash of your preferred flavour, without junking on sugar.

**Mint Burst :** Add some fresh mint leaves and let them soak before you enjoy a simple water-mojito!

**Spice mantra :** Simmer a cinnamon stick in small amount of water. Add a few drops of the spiced water to your glass for an aromatic experience.

## e-CIRCULARS ISSUED DURING JUNE & JULY - 2016

ADDITIONS IN DROPDOWN IN THE CBS ACCOUNT OPENING SCREEN TO AVOID OPENING OF SB INELIGIBLE ACCOUNTS
NBG/PBU/LIMA-OPEN AC/7/2016 - 17 DATED 3/6/2016

GROUP MEDICLAIM POLICY FOR CONTINUING MEDICAL BENEFITS TO THE MEMBERS OF SBI RETIRED EMPLOYEES MEDICAL BENEFIT SCHEME (SBI-REMBS) : ROLL OUT OF POLICY-A
CDO/P&HRD-PPFG/29/2016 - 17 DATED 4/6/2016

INCENTIVE SCHEME FOR MERITORIOUS CHILDREN OF STAFF PURSUING PROFESSIONAL COURSES AT ELITE INSTITUTES IN INDIA EXTENSION OF TIME FOR SUBMISSION OF FRESH APPLICATIONS ACADEMIC YEAR 2015-16
CDO/P&HRD-IR/30/2016 - 17 DATED 4/6/2016

INTERNET BANKING: ONLINE OPENING OF OD AGAINST DOMESTIC TDR/STDR/ETDR/ESTDR A/C
NBG/PBU/PL-TDRLOANS/25/2016 - 17 DATED 6/6/2016

ACCOUNTING FOR RECOVERY/PAYMENT OF FEES TO ADVOCATES/ VALUERS / STOCK AUDITORS / FORENSIC AUDITORS.
CCO/CPPD-ADV/37/2016 - 17 DATED 6/6/2016

ATM-CUM-DEBIT CARD GENERATION OF GREEN PIN
IT/GLOBALIT-CMD/5/2016 - 17 DATED 8/6/2016

MASTER CIRCULAR INOPERATIVE CURRENT AND SAVINGS BANK ACCOUNTS
NBG/S&P-SP/1/2016 - 17 DATED 10/6/2016

SECURITY AND PROTECTIVE ARRANGEMENTS INSTRUCTIONS ON HANDLING OF WEAPONS/ AMMUNITION
CDO/SECURITY-SEC PRE/4/2016 - 17 DATED 17/06/2016

STANDARD OPERATING PROCEDURE ON CLEARING OF CHEQUES BY BRANCHES/CCPC
NBG/PBU/CS-SOP/3/2016 - 17 DATED 18/06/2016

PERSONAL BANKING ADVANCES: EDUCATION LOANS POST SANCTION PROCESS - MODIFICATION IN CBS
NBG/PBU/PL-EDUCATION/30/2016 - 17 DATED 18/06/2016

FIRE SAFETY MEASURES
CDO/SECURITY-SEC PRE/5/2016 - 17 DATED 21/06/2016

FAMILY FLOATER GROUP MEDICLAIM POLICY FOR SBI RETIREES POLICY-B CURRENCY OF PRESENT POLICY PREMIUM FOR FUTURE RETIREES ON PRO-RATA BASIS
CDO/P&HRD-PPFG/34/2016 - 17 DATED 21/06/2016

'WHISTLE BLOWER POLICY' ON THE BASIS OF GOVERNMENT OF INDIA RESOLUTION ON PUBLIC INTEREST DISCLOSURE & PROTECTION OF INFORMER (PIDPI)
CDO/P&HRD-PM/35/2016 - 17 DATED 21/06/2016

MASTER CIRCULAR SAVINGS BANK ACCOUNT
NBG/PBU/LIMA-MISC/12/2016 - 17 DATED 22/06/2016

STAFF: MISCELLANEOUS FURNISHING OF EVIDENCE OF CLAIMS BY EMPLOYEE FOR DEDUCTION OF TAX UNDER SECTION 1920
CDO/P&HRD-PM/36/2016 - 17 DATED 24/06/2016

REVISION IN SERVICE CHARGES CASH HANDLING CHARGES: CLARIFICATION
NBG/BOD-GB/18/2016 - 17 DATED 24/06/2016

PERSONAL BANKING ADVANCES XPRESS CREDIT LOANS SCHEME APPRAISAL AND SANCTION OF LOAN
NBG/PBU/PL-XPRESS/34/2016 - 17 DATED 28/06/2016

FIRE SAFETY MEASURES AT ATMS
CDO/SECURITY-SEC PRE/6/2016 - 17 DATED 28/06/2016

STAFF IDENTITY CARD UNIFORMITY IN DESIGN
CDO/P&HRD-PM/38/2016 - 17 DATED 28/06/2016

STAFF: MISCELLANEOUS NEW EDUCATION LOAN SCHEME FOR STUDIES ABROAD SBI GLOBAL ED-VANTAGE FOR STAFF
CDO/P&HRD-IR/39/2016 - 17 DATED 28/06/2016

STAFF: AWARD POLICIES REGARDING TRANSFER/POSTING INTER CIRCLE TRANSFERS
CDO/P&HRD-IR/44/2016 - 17 DATED 7/7/2016


OPENING OF NEW BGL INTRA-DAY PARKING ACCOUNTS FOR ROUTING UNSPECIFIED TRANSACTIONS
IT/GLOBALIT-ITRSNC/10/2016 - 17 DATED 14/07/2016

ESCALATION MATRIX FOR REPORTING OF FRAUDS
NBG/BOD-FMC/22/2016 - 17 DATED 16/07/2016

PRE- 2005 SERIES OF BANKNOTES REVISION OF EXCHANGE FACILITY
NBG/AGNYBKG-CB/12/2016 - 17 DATED 19/07/2016

STAFF: MISCELLANEOUS ENCASHMENT OF LFC
CDO/P&HRD-IR/46/2016 - 17 DATED 21/07/2016

CASH HANDLING CHARGES
NBG/BOD-GB/24/2016 - 17 DATED 30/07/2016




**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.